ఉత్తరప్రదేశ్

# ఐదుగురు ముస్లిమ్ యువకుల హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాం

## క్యాంపెయిన్ ఎగనెస్ట్ స్టేట్ రిప్రెషన్ (సిఏఎస్ఆర్)

**2024** నవంబర్ 24న, ఉత్తరప్రదేశ్ పోలీసులు నిరసనకారులపై సాగించిన హింసాకాండలో అక్కడికక్కడే ముగ్గురు ముస్లిమ్ యువకులు హత్యగావించబడ్డారు. సంభల్ నుండి వెలువడిన ఒక వీడియోలో పౌరులపై తుపాకులు ఎక్కుపెట్టి పోలీసులు జరిపిన కాల్పులలో గాయపడి, మరణించిన మృతుల సంఖ్య మొత్తంగా ఐదుకు చేరుకుంది. కాగా, వీరంతా ముస్లిమ్ మత సమూహానికి చెందినవారు. కైఫ్ (17), అయాన్ (18), నయీమ్ (28), నోమన్ (42), బిలాల్ అన్సారీ (25) అనబడేవారు మృతిచెందారు. షాహీజామా మసీద్‌ను సర్వే చేయటాన్ని వ్యతిరేకిస్తూ, ఈ సర్వే కోసం కోర్టు ద్వారా నియమితులైన బృందం పర్యటనను నిరసిస్తూ స్థానిక ముస్లిం ప్రజానీకం నిరసన తెలియజేశారు. కోర్టు ద్వారా నియమితులైన బృందంతో 'జై శ్రీరామ్' అని నినాదాలు చేస్తున్న హిందుమతతత్వ గూండాల గుంపు కలిసివచ్చి, అల్ప సంఖ్యాక మతాన్ని కించపరుస్తూ, వారిపై మతపరంగా దాడికి పాల్పడ్డారు.

'హరిహరి'గా పిలవబడే హిందూ దేవాలయంపై షాహీజమా మసీదు నిర్మించ బడిందని పేర్కొంటూ విష్ణుజైన్ అనే అతను పెట్టుకున్న అర్జీని విచారించిన సంభల్ జిల్లా న్యాయస్థానం, ఈ సర్వే జరపాలని ఆదేశించింది. షాహీజమా మసీదు ధర్మకర్తలను లేదా స్థానిక ముస్లిం ప్రజానీకాన్ని కనీసం విచారించకుండా, వారి వాదన వినకుండానే ఇలాంటి అసంగతమైన అర్జీల విచారణ చేపట్టి, సర్వే జరపాలంటూ ఆదేశించే చర్య ద్వారా, న్యాయస్థానమే బహిరంగంగా బ్రాహ్మణీయ హిందూ మతతత్వ ఫాశిస్టు శక్తుల చేతులలో సాధనంగా వ్యవహరించటం చాలా ఆందోళనకరమైనది. న్యాయస్థానం నియమించిన సర్వే బృందం, హిందూ మతతత్వ గూండాలతో కలిసి మసీదు పైభాగం వరకు వెళ్ళటం, మతతత్వ ప్రేరేపిత నినాదాలు చేస్తూ అప్పటికే చట్టవిరుద్ధమైన సర్వే ఆదేశంతో విచారగ్రస్తులైన స్థానిక అల్పసంఖ్యాక ముస్లిం మతస్థుల భావోద్వేగాలను గాయపరిచే చర్యలకు పాల్పడటం మరింత శోచనీయమైనది.

సర్వే బృందం రావటం, తదనంతరం నిరసనకారులపై పోలీసులు ప్రయోగించిన క్రూరమైన అణచివేత పద్ధతితో కూడిన ఈ మొత్తం సంఘటన – న్యాయవ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థ, పోలీసు యంత్రాంగం వంటి వ్యవస్థలలో కాషాయీకరణ తరహా నమూనా పెరిగిపోతూ, బాధిత ముస్లిమ్ మతస్థులు తమ గౌరవాన్ని కాపాడుకునేందుకు నిరసన తెలపటం మినహా మరో మార్గాంతరం లేకుండా చేసిందని ఎత్తి చూపుతోంది. ఈ నిరసనను ఒక గలాటాలాగా చూడరాదు; ఇది ప్రభుత్వ అధికార యంత్రాంగం ఉద్దేశ్యపూరితంగా పరిస్థితిని ఉద్రిక్తంగా మార్చటం మినహా వేరు కాదు. ఈ పరిస్థితి ఉద్రిక్తంగా మారటానికి బాధ్యులైన హిందూ మతతత్వ శక్తులను అదుపులోకి తీసుకోనేబదులు, జిల్లా అధికార యంత్రాంగం ఇంకా ముందుకెళ్ళి, అన్ని సామాజిక, ప్రజాస్వామిక సంస్థలను, వ్యక్తులను సంభాల్‌లోకి ప్రవేశించ నీయకుండా నిరోధిస్తూ ఆదేశాన్ని జారీ చేయటం ద్వారా, ఈ అంశాన్ని మరుగుపరిచే ప్రయత్నం చేశారు. మేవాట్ సంఘటనలో నూహ్‌లోనూ, మణిపూర్, బస్తర్‌లలోనూ సమస్యాత్మక ప్రాంతాన్ని సందర్శించిన నిజనిర్ధారణ కమిటీలతో ప్రభుత్వం అతిగా వ్యవహరించినట్లుగానే ఇలాంటి ప్రాంతాలలోనూ ఇదే తరహా విధానాన్ని అవలంబించటం – వేదనకు గురిచేసే అంశంగా వుంది.

తమకు నచ్చిన మతాన్ని ఆచరించి, ప్రచారం చేసుకునే హక్కుపై దాడి, తదనుగుణంగా సమావేశమయ్యే భావవ్యక్తీకరణ అనే ప్రాథమిక హక్కుపై దాడి, మొదలైన అంశాలు పాలకవర్గాల సిద్ధాంతమైన ఫాశిజమ్ యొక్క ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహించే విధంగా ఎలా రూపొందు తున్నాయో, అల్పసంఖ్యాక మతస్థుల ప్రజాస్వామిక హక్కులను, అవకాశాలను ఏ విధంగా హరించి వేస్తున్నాయో తెలుపుతున్నాయి. సమాజంలో పీడిత విభాగానికి చెందిన అల్ప సంఖ్యాక మతస్థులపై జరిగిన ఈ దాడి – పోలీసు బలగాలను తమ వ్యక్తిగత సైన్యంలాగా ఉపయోగిస్తూ ఈ ఆదేశాలను అమలు చేయటం, రాజ్యాంగ విరుద్ధమైన, వివక్షాపూరితమైన హిందూమతతత్వ రాజ్యాన్ని స్థాపించాలనే పాలకుల ఎజెండాను వెల్లడిచేస్తోంది.

కనుక, 'చట్టబద్ధపాలన' అనేది ప్రత్యేకించి ఫాశిస్టుశక్తులకు తోడ్పడే విధంగా అమలు జరిగేది మాత్రమేనని ఈ సంఘటన స్పష్టంగా తెలుపుతోంది; కాగా, మరోవైపున ప్రజానీకానికి మౌలిక ప్రజాస్వామిక అవకాశాలు కానీ, ప్రాథమిక హక్కులు కానీ లేవు.

ఐదుగురు ముస్లిమ్ యువకులను అనాగరికంగా హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ; ఈ క్రింది డిమాండ్లను సిఏఎస్ఆర్ ముందుచుతోంది.

1. ఐదుగురు యువకులను చట్టవిరుద్ధంగా కాల్పులు జరిపి హత్యగావించటానికి బాధ్యులైన పోలీస్ అధికారులు, సిబ్బందిని జవాబుదారీగా నిలపాలి.

2. చట్టవిరుద్ధంగా మతతత్వపరంగా ఉద్దేశ్య పూర్వకంగా జరిపినదే షాహీజమా మసీదు సర్వే.

3. శాంతిని భగ్నపరుస్తూ, మతతత్వ ఉద్రిక్తతలను పెంచుతూ స్థానిక వాతావరణాన్ని సమూహాలుగా పోగయ్యేట్లు చేసిన హిందూ మతతత్వ గూండాలపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి.

4. సంభల్ సందర్శనకు సామాజిక, ప్రజాస్వామిక సంస్థలను అనుమతించాలి.

**క్యాంపెయిన్ ఎగనెస్ట్ స్టేట్ రిప్రెషన్**

**- సభ్యసంస్థలు**

(ఏఐఆర్ఎస్ఓ, ఏఐఎస్ఎ, ఏఐఎస్ఎఫ్, ఏపిసిఆర్, ఏఎస్ఏ, బిఏపిఎస్ఏ, బిబిఏయు, బిఏఎస్ఎఫ్, బిఎస్ఎమ్, భీమ్ఆర్మీ, బిఎస్సిఇఎమ్, సిఇఎమ్, కలెక్టివ్, సిఆర్పిపి,సిఎస్ఎమ్. సిటిఎఫ్, డిఐఎస్ఎస్సి, డిఎస్యు, డిటిఎఫ్, ఫోరమ్ ఎగనెస్ట్ రిప్రషన్, తెలంగాణా; ఫ్రటర్నిటీ, ఐఏపిఎల్, ఇన్నొసెన్స్ నెట్వర్క్, కర్నాటక జనశక్తి, ఎల్ఏఏ, మజ్దూర్ అధికార్ సంఘటన్, మజ్దూర్ పత్రిక, ఎన్ఏపిఎమ్, నజారియా, నిశాంత్ నాట్యమంచ్, నౌరుజ్, ఎన్టియుఐ, పీపుల్స్వాచ్, రిహాయ్మంచ్, సమాజ్వాది జనపరిషద్, సమాజ్వాది లోక్ మంచ్, బహుజన్ సమాజ్వాది మంచ్, ఎస్ఎఫ్ఐ, యునైటెడ్ పీస్ ఎలయెన్స్, డబ్ల్యుఎస్ఎస్, వై4ఎస్)

(2024 డిశంబర్ 'క్లాస్ స్ట్రగుల్' నుండి అనువాదం)

****